

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 30 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 10


# నేడు ముగ్గురు మంత్రుల పర్యటన

## 4 నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు

## గుబ్బగుర్తిలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

## ఖమ్మంలో రూ.1350 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు







**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మంలోని ఖమ్మం, వైరా, సత్తుపల్లి, భద్రాచలం నియోజకవర్గాల్లో రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి కేటీఆర్, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బి శాఖా మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో నేరుగా ఖమ్మం రానున్నారు. తొలుత కొణిజర్ల మండలం గుబ్బగుర్తి కి చేరుకుని అక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఖమ్మంలో 1350 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. లకారంలో ఎన్‌టిఆర్ పార్క్‌ను ప్రారంభించనున్నారు. అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కి శంకుస్థాపన చేయనున్నారు. త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్‌లను ప్రారంభిస్తారు. మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణానికి, తీగల బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారు. విడిఓస్ కాలనీ లో వెజ్ అండ్ నాన్ వేజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జరుగనున్న ఖమ్మం ప్రగతి నివేదన సభలో పాల్గొంటారు. ఆ తర్వాత 2లో..







# యస్.బి.ఐ.టి. లో ఘనంగా స్వాగతోత్సవం

## జూనియర్, సీనియర్ విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి
## యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ




**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** యస్.బి.ఐ.టి. లో ఘనంగా స్వాగతోత్సవం శుక్రవారం జరిగింది. జూనియర్, సీనియర్ విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అధినేత గుండాల కృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు, జూనియర్లకు ఆదర్శంగా ఉండాలనీ, తమ కళాశాలలో ర్యాగింగ్ నిషిద్ధమని, ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. డిప్లొమా విద్యార్థులకు రాబోవు రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉందని అందరూ కళాశాల వనరులను పూర్తిగా వినియోగించుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ డిప్లొమా అంటేనే ప్రయోగాత్మక అనుభవమని, విద్యార్థులందరు కళాశాల ప్రయోగశాలలను వినియోగించుకొని, ఆచరనాత్మక అనుభవాన్ని సంపాదించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన వనరులను సమకూర్చడంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, వైస్ .. ప్రిన్సిపల్ డా అమిత్ బంధాజ్, డిప్లొమా ఇన్ ఛార్జ్ జహీరుద్దీన్, ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## చెరుకూరి వీరయ్యకు తుమ్మల నివాళి

**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం బ్యూరో) :** ప్రముక నీటి పారుదల రంగ నిపుణులు చెరుకూరి వీరయ్య భౌతిక కాయాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైద రాబాద్ మహాప్రస్థానం లో సందర్శించి నివాళులర్పించారు. నీటి పారుదల రంగంలో వీరయ్య తనదైన ముద్ర వేసుకున్నారని, ఖమ్మం లో ఎన్.ఎస్పీ ఎస్ ఇ గా ఉద్యోగ విరమణ చేశారని తుమ్మల పేర్కొన్నారు. వీరయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## బి.జి క్లెమెంట్‌కు సన్మానం

**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** ఈనెల 25 ,26 , 27 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని తిరువల్లూర్ లో జరిగినా ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలలో ఖమ్మం జిల్లా నుండి జాతీయ సమితికి ఎన్నికైన ఏఐటీయూసీ నాయకులు 43వ డివిజన్ కార్పొరేటర్ బి. జి. క్లమెంట్‌ను ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలలో పాలుపంచుకున్న బి. జి క్లెమెంట్ కార్మిక ఉద్యమాలలోనూ చురుకైన పాత్ర పోషించారని, భవిష్యత్తులో కార్మిక వర్గ పోరాటాలకు పీడిత ప్రజలకు అండగా నిలవాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ జాకీరుద్దీన్ , జిల్లా నాయకులు రావుల శ్రీనివాస్ , నాకేరాకంటి కృష్ణ , షేక్ రఫీ , పి. నరసింహ రావు , షేక్ కరీం , షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు .

# 1న శాంతినగర్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం

## భారీ సంఖ్యలో హాజరుకానున్న పూర్వ విద్యార్థులు : వివరాలను వెల్లడించిన కర్నాటి కృష్ణ




**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** అక్టోబర్ 1వ తేదీన గవర్నమెంట్ శాంతినగర్ హైస్కూల్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు కర్నాటి కృష్ణ, అధ్యక్షులు భోగా గిరి, ప్రధాన కార్యదర్శి ఎం ఏ తౌఫిక్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1975 నుండి 1985 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే మహా సమ్మేళనం పార్క్ కన్వెన్షన్స్ ఆల్ (గొరిల్లా పార్క్)లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ మహా సమ్మేళనానికి 40 సంవత్సరాల క్రితం చదువుకున్న దాదాపు 1000 మంది విద్యార్థులు ఒకే చోటికి చేరి వారి అనుభవాలను పంచుకుంటారని, ఈ మహా సమ్మేళనానికి పూర్వ విద్యార్థులైనా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధులతోపాటు అనేకమంది ప్రజాప్రతినిధులు వివిధ హోదాలలో ఉన్న పూర్వ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మేళనంలో తమకు విద్య నేర్పి తమ భవిష్యత్తును నిర్దేశించిన గురువులకు కృతజ్ఞతా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సలహాదారులు బానోతు బస్కి నాయక్, పిల్లి విజయపాల్, ఉమ్మినేని రాంబాబు, జయరాజ్, అబ్దుల్ ఖలీక్, భవాని, పిల్లలమర్రి శ్రీనివాస్, శ్రీగాధ శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, గౌస్ బాయ్, సివిఆర్ శ్రీనివాస్, భూపాల్, జనార్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కరించని కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

## -డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్,షేక్ బషీరుద్దీన్




**ఖమ్మం,సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారాలు చేసుకుంటూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఖమ్మం జిల్లాలో పర్యటన చేస్తామంటే సహించేది లేదని, అట్లాంటి పర్యటనను అడ్డుకుంటామని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్ షేక్ బషీరుద్దీన్ లో అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ రేపు ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ ఖమ్మం పర్యటన అడ్డుకుంటామన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఆర్భాటంగా అభివృద్ధి పేరుతోనే రాజకీయ ప్రచారం చేసుకోవడానికి వస్తున్నారని అందుకే అడ్డుకుంటామని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని మెగా డీఎస్సీ ఏమైందని, గ్రూప్ వన్ గురించి చర్చే లేదని, నిరుద్యోగ భృతి విధివిధాన ఇంతవరకు ప్రకటించలేదని విమర్శించారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా మినీ పరిశ్రమ మాట ఏమైందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పరిస్థితి ఏంటని, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ మాట ఏమైందని ప్రశ్నించారు. ఇలాంటి హామీలు పోయిన ఎన్నికల ముందు ఇచ్చి మళ్లీ హామీలు ఇచ్చే దానికోసం పర్యటనలు చేస్తుంటే జిల్లా ప్రజలు, నిరుద్యోగులు చూస్తూ ఊరుకోరని అని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ హై స్కూల్స్ లో అనేక సమస్యలు ఉన్నాయని వీటి గురించి మాట్లాడాలని ఆయన అన్నారు. అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారం కోసం వస్తున్నారని నిజమైన అభివృద్ధిని ఎప్పుడూ డివైఎఫ్ఐ అడ్డుకోదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, రావులపాటి నాగరాజు, సత్తెనపల్లి నరేష్, శీలం వీరబాబు, ఉపేంద్ర నాయక్, దిండు మంగపతి, పొనం మురళి, శ్యామ్, సాయి, సందీప్ పాల్గొన్నారు....

## ఖమ్మం టౌన్ ఏసిపి పరిధిలోనికి రఘునాథపాలెం

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం రూరల్ ఏసిపి పరిధి నుంచి ఖమ్మం టౌన్ ఏసిపి పరిధిలోనికి మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రజల భద్రత, పరిపాలనా సౌలభ్యం, ఇతర సేవల దృష్ట్యా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఅర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేసీఅర్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం ఏసిపి పరిధిలోకి మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ముఖ్యమంత్రి కేసీఅర్‌కి, హోం శాఖ మంత్రి మహమూద్ అలీకి, మంత్రి కేటిఆర్‌కి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ముగ్గురు మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలం వెళ్లనున్నారు. గోదావరి కరకట్టకు రూ.38 కోట్లతో చేపట్టే పనులకు, అంబేద్కర్ సెంటర్ లో సెంట్రల్ లైటింగ్‌కు శంకుస్థాపనలు చేయనున్నారు. అక్కడ నుండి సత్తుపల్లికి వెళ్తారు. అక్కడ వంద కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకోనున్న మంత్రులు తొలుత జ్యోతి నిలయం సమీపంలో తలపెట్టిన ఇండోర్ స్టేడియం పనులకు భూమి పూజ చేయనున్నారు. అనంతరం డిగ్రీ కాలేజీ ఎదుట నిర్మించనున్న డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియం, వేంసూర్ రోడ్‌లో డివైడర్ కం ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి, ఆధునిక సౌకర్యాలు కూడిన చాకలి ఐలమ్మ దోబీ, షాదీఖానాకు, రూ.38 కోట్లతో చేపట్టనున్న డైవర్షన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కాకర్లపల్లి రోడ్‌లో జరిగే బహిరంగ సభలో మంత్రులు పాల్గొంటారు.

# కాంగ్రెస్ మహిళా కమిటీలు ఎన్నిక



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** సత్తుపల్లి మండల, పట్టణ, వేంసూరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లను శుక్రవారం ఎన్నుకున్నారు. సత్తుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి మహిళా కాంగ్రెస్ సమావేశానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కనపర్తి కుమారి, పట్టణ మహిళా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా దొంతు సరోజ, వేంసూరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కిన్నెర భూలక్ష్మి లను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం పార్లమెంటరీ మహిళా కాంగ్రెస్ ఏఐసీసీ పరిశీలకురాలు అమర్ జహ బేగ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ విధి విధానాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. నూతనంగా నియమితులైన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మాట్లాడుతూ ఇంతకాలం పార్టీ కోసం తాము పడిన కష్టాన్ని పార్టీ గుర్తించినదని, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, మాజీమంత్రి సంభాని గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన పిసిసి, డీసీసీ మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య. జిల్లా మహిళా ఉపాధ్యక్షులు కృష్ణకుమారి. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి మున్వార్ హుస్సేన్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హళావత్ వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, ఫయాజ్, నన్నే బాబు,అంజమ్మ, రాజేశ్వరి, భవాని, కృష్ణవేణి, గీతా కుమారి కృష్ణకుమారి, సరస్వతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మడుపల్లిలో మేరీ మాటీ – మేరా దేశ్




**మధిర, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** మేరీ మాటి – మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మధిర మండలం మడుపల్లి గ్రామంలో శుక్ర వారం పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ముఖ్య ఉద్దేశం స్వాతంత్ర సమరయోధులు పుట్టిన గ్రామంలోని మట్టిని సేకరించి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్ పోస్ట్ మాస్టర్ ఆర్ నారాయణ, రాణి, మడిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివరాజు శ్రీనివాసరావు, అల్లినగరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పద్మావతి, జిలుగుమాడు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివ, అసిస్టెంట్ బిపిఎం సుధీర్ కుమార్, స్వాతంత్ర సమరయోధులు తొగరు పుల్లమ్మ , తొగరు సుబ్బమ్మ, నకులూరి లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు మడుపల్లి కార్పొరేటర్ తొగరు వరలక్ష్మి, ఓంకార్ చారుగుండ్ల నరసింహారావు, పొగడ శ్రీనివాసరావు, కట్టుకూరు రవి, కొలగాని బుచ్చయ్య, చీమల పుల్లయ్య, మల్లెల శేషగిరి, చిలువేరు సత్యం, పొగరు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోమ్ము శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకయ్య భవనం లో జరిగిన తిరుమలాయపాలెం జోనల్ స్థాయి సమావేశం పులకాని వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ 2018 ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఇప్పటికైనా వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని గృహలక్ష్మి పథకాలు ఇస్తామని బీసీ బందు దళిత బంధు మైనార్టీల బంధువులు ఏవి ప్రజలకు అందటం లేదని గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు అర్హులైన పేదలందరికీ ఇవ్వకుండా ఈ స్కీముల పేరు మీద కొద్ది మందికి ఇవ్వటం అన్యాయమని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 1000 మంది దరఖాస్తులు ఎంపీడీవో ఆఫీస్ లో ఉన్నాయని ఇంతవరకు పెన్షన్లు మంజూరు కావటం లేదన్నారు. వెంటనే దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తుళ్లూరు నాగేశ్వరరావు పులకాని వెంకట నరసయ్య నెరుసుల వెంకటేష్ నాగటి సురేష్ రేపాకుల వెంకన్న దొండేపి నిర్మల్ రావు కొమ్ము నాగేశ్వరరావు రాజశేఖర్ వెంకన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన మదన్ లాల్




**ఏన్కూరు, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** ఏన్కూరు పట్టణానికి చెందిన నజీర్–రేష్మ దంపతుల కుమార్తెను బిఆర్ఎస్ పార్టీ వైరా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ శుక్రవారం ఆశీర్వదించారు. చిన్నారి చెవిప్రోగు వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు చీటి కోటేశ్వరరావు, పటాన్ జలాల్ ఖాన్, భూక్య బాలాజీ, వేముల రమేష్ బాబు, బట్టు హనుమంత రెడ్డి, పూర్ణకంటి నాగరాజు, శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

## ..జెడ్పీ ఛైర్మన్ కమల్ రాజుకి గ్రామస్తుల ఘన స్వాగతం



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు బాగుపడ్డాయని,సీఎం కేసీఆర్ ఇస్తున్న కోట్ల రూపాయలు నిధులతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించిన దాత వెంకట రెడ్డి ని కమల్ రాజు ఘనంగా సన్మానించారు. గొప్ప దాతృత్వం కలిగిన వెంకట్ రెడ్డి సేవలు భీమవరం గ్రామ ప్రజలు మరువలేనివి అని అన్నారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శీలం జయలక్ష్మి ని వారి సీట్లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన సర్పంచ్ అబ్బూరి సంధ్య



**మధిర :** మధిర మండలం పరిధిలోని ఆత్కూరు గ్రామంలో అబ్బూరి సర్కిల్ నందు శుక్రవారం వరసిద్ధి వినాయకాయ విగ్రహం వద్ద అన్న దాన కార్యక్రమానికి అబ్బూరి సంధ్య రాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న మండల బిఆర్యస్ నాయకులు, వినాయక మండపం నిరా వ్యాహకులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించని కేటీఆర్‌ను అడ్డుకుంటాం

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దిండు మంగపతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారాలు చేసుకుంటూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఖమ్మం జిల్లాలో కేటీఆర్ పర్యటన చేస్తామంటే సహించేది లేదని, అట్లాంటి పర్యటనను అడ్డుకుంటామని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు దిండు మంగపతి, డివైఎఫ్ఐ తిరుమలయపాలెం మండల కార్యదర్శి దాసరి మహేందర్ పేర్కొన్నారు. దాసరి మహేందర్ అధ్యక్షుత జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దిండు మంగపతి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఆర్భాటంగా అభివృద్ధి పేరుతోనే రాజకీయ ప్రచారం చేసుకోవడానికి వస్తున్నారని అందుకే అడ్డుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా మినీ పరిశ్రమ మాట ఏమైందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పరిస్థితి ఏంటని, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ మాట ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ హాస్టల్ హై స్కూల్స్ లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల నాయకులు మాచర్ల రాజశేఖర్ అంగిరేకుల శ్రీహరి సాయి పవన్ వంశీ

# మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
రూ.వంద కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
మంత్రులకు ఘనంగా స్వాగతం పలకాలి

**సత్తుపల్లి, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలో 100 కోట్ల 28 లక్షల పైచిలుకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు విచ్చేయుచున్న ఐటి పురపాలక శాఖ మంత్రి తారక రామారావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం, డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం, రెండు కోట్ల రూపాయలతో షాదీఖానా నిర్మాణం, స్థానిక రింగ్ సెంటర్ నుంచి ఎన్టీఆర్ నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు, చాకలి ఐలమ్మ భవనం వద్ద మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు, క్రిస్టియన్ భవన నిర్మాణం పనులు తోపాటు సింగరేణి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేయుచున్న సత్తుపల్లి, వేంసూరు మీద గా విజయవాడ వెళ్లి రహదారి నిర్మాణం పనులకు మంత్రులు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రేపు రాబోయే రోజుల్లో నర్సింగ్ కళాశాల క్లాసులు ప్రారంభంతోపాటు 100 పడకల ఆసుపత్రి ప్రారంభం, బుగ్గపాడు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లక్ష్యాలకు అనుకూలంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తామని, ఇప్పటికే హైటిరో వారి సౌజన్యంతో 625 మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. పాలిటెక్నికల్ కళాశాల నిర్మాణం, పాత సెంటర్ నందు సిద్ధారం రోడ్డు మొదటి నుంచి రాజీవ్ నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు స్థానిక జ్యోతి మిల్లీనియం స్కూలు ఆవరణంలో హెలికాప్టర్ ద్వారా కేటీఆర్ దిగి రోడ్డు మార్గం ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల నిర్వహించి అనంతరం కాకర్లపల్లి రోడ్ లోని భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఐదున్నర గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని ఎమ్మెల్యే



తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంపరిధిలోని ప్రజలతోపాటు నియోజకవర్గంలో వివిధ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యల హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పిటిసి కె.రామారావు, ఎంపిపి దొడ్డ హైమావతి, సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ప్రారంభం
### పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలిః సిఐటియు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం శుక్రవారం నుండి తిరుమలాయపాలెం మండలంలోని ప్రధాన రహదారి అంబేద్కర్ బొమ్మ ఎదురుగా టెంట్ వేసి సమ్మెను ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వశపొంగు వీరన్న మాట్లాడుతూ ఆరు నెలలుగా తమకు ఇస్తున్న వెయ్యి రూపాయలు వేతనం కూడా పెండింగ్లో ఉందని కోడిగుడ్లకు గత సంవత్సర కాలం నుండి బిల్లులు చెల్లించటం లేదని అన్నారు. గత జూన్ నుండి 3000 రూపాయల చొప్పున ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు వాటిని విడుదల చేయలేదన్నారు. వెంటనే వారి సమస్యలన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సమ్మెకు సంఘీభావాన్ని తెలిపినారు వారితోపాటు నాగటి సురేష్ నెర్సుల వెంకటేశ్వర్లు తూళ్ళూరి నాగేశ్వరరావు ఉన్నారు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు ఎన్ పద్మ గౌడుగు ముత్తమ్మ జి ఉప్పమ్మ ఉపేంద్ర ఎస్కే మైరు భద్రమ్మ వివిధ గ్రామాల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# 19వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ తో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరానికి ఏఐటియుసి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహాలక్ష్మీ లక్ష్మి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ల సమ్మెపై ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేకుంటే ఆందోళన లను ఉధృతం చేస్తామన్నారు. మంత్రుల పర్యటనలు అడ్డుకుంటామని అనేక చోట్ల ముందస్తు అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. అంగన్వాడీల సత్తా ఏమిటో ఈ ప్రభుత్వానికి తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు పద్మ, నిర్మల ,మణి లక్ష్మీ, మణి, వసంత ,అరుణ, ఉమా, రమాదేవి ,అవ్వమ్మ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో రాణించాలిః బానోత్ విజయబాయి



**ఏన్కూరు, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి అన్నారు. శుక్రవారం ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు. ఆటల వల్ల ఉపయోగాలను వివరించారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాదరావు, గిద్దగిరి సత్యనారాయణ, పీఈటీలు చిన్నబాబు, శోభన్, రమేష్ పాల్గొన్నారు.

## మేడిదపల్లి లో అన్నదానం ప్రారంభించిన ఎస్ఐ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మేడిదపల్లి గ్రామంలో గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం కమిటీ సభ్యులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ వరాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సర్పంచి బండ్ల విజయ సురేష్ ఎంపీటీసీ ఎర్ర పుష్పలత పాపిరెడ్డి కమిటీ సభ్యులు రాంపంగు వెంకన్న బండ్ల సంగయ్య బండ్ల ధోని రాంపంగు గోపి పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

### స్వాగతించిన మాజీ ఎంఎల్ఏ మదన్‌లాల్



**వైరా టౌన్, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం వైరా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ ఘన స్వాగతం పలికారు వైరా రింగ్ రోడ్డు నుంచి కమ్మవారి కళ్యాణ మండపం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్మవారి కళ్యాణ మండపం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం నందు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నారని అని వర్గాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరేలా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నారని ఇతర రాష్ట్రాలు తెలంగాణ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రశేఖర రావుని చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి నడిపించాలని కోరారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులను బీఆర్ఎస్ పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ములపాటి సీతారాములు డాక్టర్ కోటయ్య మండల నాయకులు కొత్త వెంకటేశ్వర్లు మదినేని ప్రసాద్ కామినేని శ్రీనివాసరావు వనమా వెంకటేశ్వర్లు వనమా చిన్ని పెరుగు ప్రసాద్ ఏదునూరు శ్రీనివాస్ డాక్టర్ కోటయ్య మేదూరి రామారావు దొంతబోయిన వెంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి వీరబాబు గోపి రాజారావు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వర్కర్ల దీక్షకు కాంగ్రెస్ సంఘీభావం



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్న భోజన వర్కర్ల దీక్షకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్కర్లకు తక్షణమే వారికి పాత బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉండేటి ధర్మరాజు నూకతొట్టి సాల్మన్ రాజు.వేల్పుల అశోక్.బైరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 30 అడుగుల బిటి రోడ్డు వేసేదెప్పుడో...?

## ....రోడ్డు ప్రారంభమైతే భాస్కర్ నగర్, గాంధీనగర్ వాసులకు ప్రయోజనం

**బూర్గంపాడు, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** శ్రీరామభద్ర ఐటిఐ నుండిగాంధీనగర్ అమ్మవారి ఆలయం వరకు బీటీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎన్నికల లోపు నిర్మాణం పూర్తి చేస్తారా అనేది చర్చ జరుగుతోంది. ఈ రోడ్డుపై నిర్లక్ష్యం వీడి వెంటనే పనులు ప్రారంభించాలని గ్రామస్తుల కోరుతున్నారు. మండలంలోని సారపాక గ్రామం లో గత 35 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి వీధులను అనుసంధానం చేసే చాలా పెద్ద రహదారి 30 అడుగులకు గత పది సంవత్సరాల క్రితమే ఆనాటి ఎంపీ సీతారామనాయక్ అంచనా వేశారు. అందుకు సర్పంచ్ కూడా చొరవ చూపించారు. ఐటీసీ పబ్లిక్ స్కూల్ నుండి ఈస్ట్ గెట్ వరకు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. అందువల్ల అనేక ప్రమాదాలకు కూడా జరుగుతూ ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా సారపాక రామభద్ర ఐటిఐ కాలేజీ ప్రధాన రహదారి నుండి బసప్ప క్యాంపు మీదుగా గాంధీనగర్ అమ్మవారి గుడి వరకు రహదారి నిర్మాణానికి పూనుకున్నారు. అయితే రోడ్డు పూర్తి కావడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఆనాడు సర్పంచ్ గా ఉన్నటువంటి ధారావత్ చందునాయక్ ఈ ప్రాంత రైతులతో మాట్లాడి వారి సహకారంతో 30 అడుగుల రహదారిని నిర్మించేందుకు ముందడుగు వేశారు. ఈ క్రమంలో ఇరువైపులా భారీ యంత్రాలతో తాత్కాలిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి అంచనా వేశారు. కాలక్రమేణా సారపాక గ్రామానికి ఎన్నికలు లేకపోవడంతో ముప్పై అడుగుల దారి కి ఆటంకాలు ఏర్పడి ఆగిపోయింది. ఇటీవల కాలంలో ప్రజల వద్దకే జడ్పిటిసి అనే కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి శ్రీలత చొరవతో స్థానిక ఎమ్మెల్యే రేగా కృషితో 30 అడుగుల రహదారికి బిటి రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు అయ్యాయి. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటివరకు బిటి రోడ్డు శంకుస్థాపన గాని పనులకు గాని ఎటువంటి కదలిక లేకపోవడంతో ఈసారైనా 30అడుగుల రహదారి నిర్మాణం జరుగుతుందా ? ఆగిపోతుందా ? అనే అనుమానాలు స్థానికల్లో రేకెత్తుతున్నాయి. పదేళ్లుగా నిర్మాణం లేకపోవడంతో చిన్నపాటి వర్షం వస్తే ఈ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోతాయి. అక్కడక్కడ గుంతలు ఏర్పడి వాహనాలు గాని, వృద్ధులు పిల్లలు గానీ ఈ ప్రాంతంలో నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. గోదావరి వరద వస్తే ఈ ప్రాంతంలో వరదనీరు నిలిచిపోయి భారీ గొంతులు ఏర్పడి దుర్గంధం వెదజల్లుతూ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ రహదారి నిర్మాణం జరిగితే కొంత



ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత వాసులకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉన్నారు. 30 అడుగుల రహదారి నిర్మాణం కోసం ఈ ప్రాంత రైతులు స్థానికులు తమ సహకారాన్ని అందిస్తున్న అధికారులు రహదారి నిర్మాణం పై దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. నిధులు మంజూరైన ఎందుకు వెనకడుగు పడుతుందో అర్థం కాని పరిస్థితి. ఇకనైనా 30 అడుగుల రోడ్డు ఈ ప్రాంత వాసులకు అందుబాటులోకి వచ్చే విధంగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కూరపాటికి ఘన నివాళి





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** మండలంలోని నాచేపల్లి గ్రామంలో కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్లో మరణించిన కూరపాటి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని వీరయ్య పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పచ్చా జగన్మోహన్ నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్ పంచాయితీ 2వ వార్డు మెంబర్ ధరావత్ ప్రేమ్ కుమార్ నాచేపల్లి గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకల లింగయ్య గ్రామ నాయకులు గారపాటి లక్ష్మీనారాయణ గోగుల శ్రీను గణపారపు నరసింహారావు కర్రి కృష్ణ ,సోమపొంగు కిరణ్. కాలపంగు బాబు. బండి వెంకటేష్. శేఖర్ .ఇనుకొండ బుచ్చయ్య. లక్ష్మణ్. కలకొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో లడ్డు వేలం రికార్డు



**భద్రాచలం, సెప్టెంబర్ 29( మనం న్యూస్):** భద్రాచలం రాజవీధి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలం రికార్డ్ సృష్టించింది. గురువారం నిమజ్జనం రోజు నిర్వహించిన లడ్డు వేలం పాటలో స్వామివారి లడ్డు దక్కించుకోవడానికి అనేకమంది పోటీ పడ్డారు. కాగా పట్టణానికి చెందిన రజిత అనే మహిళ వేలం పాటలో రు 16,500 లకు పాడి లడ్డు దక్కించుకోవడం విశేషం. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో లడ్డు కు ఇంత ధర పలకలేదని మండపం కమిటీ సభ్యులు భానుకుమార్, కిషోర్, ఈశ్వర్, కౌశిక్ తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ రామాలయంలో ప్రత్యేక పూజలు



**భద్రాచలం :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం నుండి పార్టీ నాయకులు ,కార్యకర్తలు 75 మంది గత ఐదు రోజుల నుండి కాలినడకన శుక్రవారం ఉదయం గంటలకు శ్రీ భద్రాచల సీతారామ చంద్రస్వామి దేవస్థానం చేరుకున్నారు. చంద్ర బాబు నాయుడుని తొందరగా విడుదల చేయాలని శ్రీరామచంద్రుని వేడుకున్నారు. వారికి భద్రాచలం టిడిపి తరపున పార్టీ నాయకులు కార్యకర్తలు వెళ్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, రాజారాం ,ఖమ్మంపాటి సురేష్ ,తాళ్లూరు చిట్టిబాబు, శ్రీనివాస్, రాంబాబు, సూర్యనారాయణ చౌదరి, వెంకటేశ్వరరావు, పర్మి శీను, పాల్గొన్నారు.

## కందిమల్ల శేఖర్ మృతి పార్టీకి తీరని లోటు

### ...సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** సిపిఐ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ కందిమల్ల శేఖర్ మరణం సీపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఉమ్మడి గుండాల మండలంలోని ఆళ్లపల్లి ప్రాంతంలో కొద్ది మందితో సిపిఐ పార్టీని ఏర్పాటు చేసుకొని ఆవిర్భవ సభ్యులుగా కామ్రేడ్స్ శేఖర్ వారి కుటుంబ సభ్యులు ఉన్నారని, ఆనాటి నుండి ఈరోజు వరకు 23 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ పెరుగుదల కోసం ఆయన చేసిన కృషి ఎలా కట్టలేనిది అని అన్నారు. పార్టీలపరంగా అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు, ఎదురైనప్పటికీ వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా పార్టీ మారకుండా తన తుది శ్వాస విడిచే వరకు పార్టీలోనే కొనసాగారని అన్నారు. వారి వారు మృతి



చెందడం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. అనంతరం శేఖర్ పార్దివదేహానికి ఎర్రజెండాను కప్పి నివాళులర్పించి, కామ్రేడ్ శేఖర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెస్ కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు నరేడ్ల రాంబాబు,వాజ్జ పగడయ్య, మాజీ ఎంపీటీసీ కొమరం హనుమంతు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, రైతు సంఘం నాయకులు పరమ ఇమాన్యుల్, రేసు సురేందర్, కందిమల్ల రవి, కందిమల్ల సతీష్, శోభన్, వనపర్తి నాని, నా రెడ్ల కిష్టయ్య, శ్రీను, ప్రశాంత్, గుంతోజు శివకుమార్, కృష్ణయ్యా, పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని యాదవ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ్ యూత్ పెద్దలు సహకారం తో హోరెత్తిన భక్త జనం మధ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అనే విధంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజ్ కుమార్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాదవ్ యూత్ సభ్యులు బాసిబోయిన గంగరాజు యాదవ్ ,చిర్రా నాని యాదవ్ ,డేగల ధర్మయ్య యాదవ్ ,సాధనాల నాగేశ్వరావు ,చుండ్రు బాలకృష్ణ యాదవ్ ,మర్లపాటి నాగేశ్వరావు యాదవ్, దగ్గుబల్లి ప్రభాకర్ యాదవ్ డేగల వీరభద్రం ,గోళ్ళ శ్రీను యాదవ్, సాధనాల కోటి ,చిర్రా నాగరాజు . గోళ్ళ వెంకయ్య , బాసిబోయిన నర్సింహ రాము సాయి సిరిపురపు అవినాశ్,ప్రవీణ్ ,



ప్రశాంత్,సాయిరాం, సందీప్,గోపి,అంజి,తో పాటు పలువురు యూత్ కమిటీ పెద్దలు సాధం అచ్చయ్య యాదవ్ ,సాధనాల నర్సయ్య, గోళ్ల కోటేశ్వరరావు , చిర్రాచిట్టిబాబు, బాసిబోయిన చిన్న వెంకటేశ్వర్లు మర్లపాటి వీర్రాజు ,దగ్గుబల్లి సన్యాసిరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పలువురు ప్రజా ప్రతినిధులు,ప్రముఖ నాయకులు,గ్రామ పెద్దలు,భక్తులు,యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### వంద రోజుల్లో ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తాం
### రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్) :** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు హామీలను అమలు చేస్తామని మహిళా రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి పేర్కొన్నారు. ఆరు హామీలతో కూడిన గారెంటీ కార్డులను పాలేరు నియోజకవర్గం లోని గడప గడప కు తీసుకు వెళ్తున్నారు. ఇందులో భాగం గా శుక్రవారం తిరమలాయపాలెం, కాకరవాయి గ్రామం లో గడప గడప కు గారెంటీ కార్డు ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీల ను అమలు చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు సురిగి రాములు, గుండాల ఎల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు దామర్ల సతీష్, కొత్తపల్లి మధు,మోరపాక నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు సలికంటి రమేష్, తన్నీరు మల్సూర్, గుండబోయిన శ్రీశైలం, కొత్తపల్లి శ్రీను, వీరమళ్ళ నరేష్, బండారుపల్లి భద్రయ్య, కొత్తపల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ ఏర్పాట్లు ను పరిశీలించిన కలెక్టర్

**భద్రాచలం, సెప్టెంబర్ 29( మనం న్యూస్):** రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రోడ్ల భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం రాత్రి టొబాకో కంపెనీ ఆధ్వర్యంలోని హెలిప్యాడ్ ప్రాంతాన్ని,కూనవరం రోడ్డులోని శంకుస్థాపన చేయనున్న ప్రాంతాన్ని,అంబేద్కర్ సెంటర్,చర్ల రోడ్డు లోని కె కె ఫంక్షన్ హాల్ ఏరియాలను ఏఎస్పి పరితోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భద్రాచలం చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలకు



శంకుస్థాపనలు చేయనున్న ట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమాకాంత్, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వితీయ వార్షిక సమావేశం

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలం లో 2021 సంవత్సరములో స్థాపించబడిన అశ్వారావుపేట పామ్ ఆయిల్ ఫెడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ద్వితీయ వార్షిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎఫ్‌పిఓ సిఎస్ఎస్ 10,000 స్కీం ద్వారా ఏడిఏస్ వారు ఏర్పాటు చేసారు. దీనికి ఆర్థిక సహాయం చేసినవారు నాఫెడ్. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రైతుల ఆదాయము రెట్టింపు చేయడము మరియు ఉత్పాదక ఖర్చులను తగ్గించడం. రైతులకు కావాల్సిన ఎరువులు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుకోలు చేయడం వలన రవాణా ఖర్చులు మినహాయింపు ఇస్తుంది. దీని వల్ల రైతులకు కొంత తక్కువ ధరకు అందుబాటులో లభిస్తాయి. అశ్వారావుపేట మాజీ సర్పంచ్ కొక్కిరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ఈ ఎఫ్ పిఓ ఆధ్వర్యంలో కొత్తగా ప్రాసెసింగ్ యూనిట్ మినీ ఆయిల్ మిల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ, మన రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని మరింత బలోపేతం చేసుకునే విధంగా రైతులందరూ సహకరించాలని మన కోసం ఏర్పాటు చేసిన మన ఎఫ్ పి ఓ ను మరింత బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేయాలని రైతులకి, సంఘ డైరెక్టర్లకి సూచనప్రాయంగా చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఐవీఎస్ రెడ్డి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు రావు



జోగేశ్వరరావు అలపాటి రామ్మోహనరావు, యు ఎస్ ప్రకాష్, సాయిబాబు, ఎఫ్‌పిఓ డైరెక్టర్లు ఆళ్ళ నాగేశ్వరరావు, తుమ్మా రాంబాబు, తగరం జగన్నాథం, గొడపర్తి జగన్నాథం, సంకుల చంద్రరావు, రామకృష్ణ, అప్పారావు, వీర్రాజు, మడకం శాంతి, సీతపో రాజేష్, అకౌంటెంట్ రవిబాబు, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్లకు పెంచిన జీతాలు చెల్లించాలి

**–సిఐటియు నాయకులు కొమరం కాంతారావు**

**కరకగూడెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** మధ్యాహ్న భోజన వర్కర్లకు మీరు పెంచిన జీతం ఎప్పుడు చెల్లిస్తారని అది జీవులకే పరిమితం అవుతుందని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం(ఐఎఫ్టి) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు ఈ సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు జీతం ఇస్తామని జీవో విడుదల చేశారని, అవి జీవోలు గాని మిగులుతున్నాయని అవి ఇంతవరకూ జమ చేయలేదని వారన్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతం పెంచుతున్నామని ఊరిస్తున్నారు తప్ప అవి జమైన దాఖలాలు లేవని మధ్యాహ్న కార్మికులు ఆకలితో అలమటిస్తుంటే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా, పెంచిన జీతాలు



ఇవ్వకుండా కొత్తగా మెనూ అమలు చేయాలని చెప్పటం ఎంతవరకు సమంజసం అని ఉదయం పూట టిఫిన్, రాగి జావా మధ్యాహ్నం భోజనం లతో పని భారం పెరుగుతుందే తప్ప తమ జీతాలు, బిల్లులపై ప్రభుత్వం పట్టించుకున్నది లేదని తక్షణమే పెండింగ్ విడుదల చేసి పెరిగిన ధరలు కనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, పెంచిన జీతం ఏరియర్స్ తో సహా చెల్లించాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే టెండర్ విధానం ద్వారా సరఫరా చేయాలని, యూనిఫామ్, వంట పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలని వారి డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన రంగం సమస్యలు పరిష్కరించే వరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు తెలియజేశారు ఈ సమ్మె శిబిరంలో బొండ్ల రమాదేవి, కొమరం మల్లమ్మ,గొగ్గల సావిత్రి,ఆవుదొడ్డి మంగమ్మ,కాలం వెంకట నరసమ్మ, గొంది ఈశ్వరి, ఢిల్లీ లక్ష్మీబాయి , పాయం శాంత,కోరగట్ల జయలలిత పాల్గొన్నారు

# పారిశ్రామిక విద్య.. భవిష్యత్తుకు బంగారు బాట

**మణుగూరు, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** పారిశ్రామిక విద్య మీ భవిష్యత్తుకు బంగారు బాటని మణుగూరు సొసైటీ చైర్మన్ కురి నాగేశ్వరరావు, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో జరిగిన కాన్వకేషన్ డే లో వారు పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ఐటిఐ పూర్తి చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం, పినపాక నియోజకవర్గం లో ఐటిఐ పూర్తి చేసుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పినపాక నియోజకవర్గం ఏజెన్సీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మణుగూరులో ఐటిఐ, పాలిటెక్నిక్ సాంకేతిక పారిశ్రామిక విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఎంతో కృషి చేశారన్నారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని నీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు పినపాక నియోజకవర్గం లోని బి టి పి ఎస్ సింగరేణి బిపిఎల్ హెవీ వాటర్ ప్లాంట్, నవభారత్ వంటి సంస్థలలో ఐటిఐ పూర్తి చేసిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం వివిధ ట్రేడ్ కోర్స్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు




అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సూపరిండెంట్ టిఏన్ జ్యోతి రాణి, ఏటీవోలు జీ కృష్ణారావు,ఎం శ్రీనివాసరావు, ఏ నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇఫ్తార్ సిబ్బంది పాల్గొన్నారు

## కలిసికట్టుగా పనిచేసి రేగాను గెలిపిద్దాం

**ఓపి వర్కర్స్ కాంట్రాక్ట్ యూనియన్ తురక రామకోటి**



**మణుగూరు, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగాకాంతారావు ఆదేశాల మేరకు. ఓ సి 2లో విధులు నిర్వహిస్తున్నటు వంటి ఏ రిలే సాని డ్రైవర్స్ కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. అధ్యక్షులు తురక రామకోటి మాట్లాడుతూ ఇప్పటి వరకు మన ఓ బి యూనియన్ కి అండగా ఉండి కార్మికుల పక్షాన ఎంతో మేలు చేసారని ముందున్న ఎలక్షన్స్ లో భారీ మెజారిటీ తో గెలిపించు కొని మన అధ్యక్షులను మంత్రి గా చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రెజరర్ గడిదేశీ మధుబాబు , జి సెక్రటరీ కనతాల మహేష్, ప్రచార కార్యదర్శి జల్లారపు సతీష్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రావులపెంట రవి , ఫిట్ కమిటీ సభ్యులు విజయ్, అరుణ్, గోపాల్, జాన్సన్, సీనియర్ ఆపరేటర్ రత్నాకర్ కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో (హాస్పటల్) డా: నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్యులతో మాట్లాడి, అందుబాటులో ఉన్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సేవలను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ కార్డు రిజిస్ట్రేషన్ కూడా ఆస్పత్రి ఆవరణలో చేయనున్నారని, ప్రజలు ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కోసం తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మందా ప్రసాద్, కోట రామేష్, వెంకట్రావు, బర్ల ప్రవీణ్, ముత్యం, వంశీ, బూర్గంపహాడ్ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కెవి రంగా కిరణ్ జన్మదిన వేడుకలు



**పాల్వంచచ సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రంగా కిరణ్ జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ బిజెపి అధ్యక్షులు మానుపూరి ప్రభాకర్ కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, పళ్ళు, పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగాకిరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ పార్టీలో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపరిడెంట్ ముక్కంటేశ్వరరావు పాల్వంచ బిజెపి పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కటికల రంజిత్ , పట్టణ ఉపాధ్యక్షులు గంగపూరి దుర్గాప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సందీప్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మినేని క్రాంతి, తాటికొండ కళ్యాణ్ ధరావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు సీఎంల సాక్షిగా జర్నలిస్ట్ లను వంచన

**ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ఎప్పుడు**
**కేటీఆర్ ఏ మొఖం పెట్టుకొని జిల్లాకు వస్తున్నావ్**
**కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తే సహించేది లేదు**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** నలుగురు సీఎంల సాక్షిగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో జర్నలిస్టులను ముఖ్యమంత్రి కేసిఆర్ వచించాడని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ కష్ట నష్టాలను అనుభవిస్తున్న మీడియా మిత్రులకు ఇస్తానన్న ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జిల్లాకు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. పది ఏండ్లుగా రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అప్పులు మాత్రం విపరీతంగా పెరిగాయని ఆరోపించారు.మోస పూరిత ప్రకటనలతో రెండు పర్యాయాలు అధికారానెక్కి ప్రజలను మోసం చేసిన కెటిఆర్ మళ్ళీ మోస పూరిత హామీలతో జిల్లాకు రావడం సిగ్గు చేటని విమర్శించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ....జిల్లాలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రముఖల విగ్రహాల తొలగింపు పై కెటిఆర్ సమాధానం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించిన పోస్టర్లను తొలగిస్తున్నారని, బిజెపి,బీఆర్ఎస్లు కలిసి ప్రతిపక్షాలను అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు .అనంతరం కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకవత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా లు మాట్లాడుతూ..ఒక్క మమత రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ కు వీధి దీపాలు, రంగు రంగు రంగుల వాల్ పెయింట్స్ తో నగరం అభివృద్ధి చెందదని నగరం లో




అన్ని డివిజన్ లు అభివృద్ధి చెందితే అదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. జిల్లాకు వచ్చే కెటిఆర్ అభివృద్ధి పై చర్చ కు రావాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పల్లెబోయిన భారతి చంద్రం, జిల్లా మైనారిటీ, ఎస్సి సెల్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మోక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.

# హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ మరణంతో

– వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయింది. – స్వామినాథన్ మృతికి సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం

**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** భారత హరిత విప్లవ సారధి, వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ మృతి పట్ల సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వామినాథన్ మరణంతో దేశ వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటన యందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 1965 నుండి 1985 వరకు భారతదేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి, ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధి చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్కు పేరుందని ఆయన గుర్తు చేశారు. 1965లో స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించారని తెలిపారు. వరి, గోధుమ వంగడాలలో అధికోత్పత్తి వంగడాల ఉప్పత్తి, వినియోగం ద్వారా పెనుమార్పులు తెచ్చారని పేర్కొన్నారు. భూసంస్కరణల అమలుకు కృషి చేశారని వివరించారు. ఆహార ధాన్యాల లోటుతో ఉన్న భారత్ 1985 నాటికి ఎగుమతు చేసే స్థితికి చేరుకుందని పేర్కొన్నారు. హర్టికల్చర్ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేయగలిగామని వివరించారు. 1988లో స్వామినాథన్ పరిశోధన సంస్థ ప్రారంభించారని, ఆయన చైర్మన్ గా భారత ప్రభుత్వం 2004 సంవత్సరంలో జాతీయ రైతుల కమిషన్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఆ కమిషన్ 2006లో తన నివేదిక సమర్పించిందని వివరించారు. ఆ నివేదిక ప్రకారం రైతుల పంటలకు ఉత్పత్తి వ్యయంపై 50% శాతం అదనంగా ధర నిర్ణయించాలని, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని సిఫారసులు చేసిందని తెలిపారు. కార్పొరేట్ లాభాల కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్, ప్రభుత్వం ఆ నివేదికను తొక్కి పెట్టిందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అహర్నిశలు కృషి చేసిన శాస్త్రవేత్త స్వామినాథన్కు ప్రతి ఒక్కరూ



నివాళులర్పించాలని తెలిపారు. ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి భారతదేశం స్వావలంబన సాధించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. వ్యవసాయ రంగం బలోపేతానికి రైతు తన కాళ్లపై తాను నిలబడేందుకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులు ఎంతో ఉపయుక్తమైనవని పేర్కొన్నారు. వాటిని యధాతథంగా అమలు చేయడమే స్వామినాథన్ ఇచ్చే నిజమైన నివాళిలని తెలిపారు.

# అవకాశం ఇవ్వండి అండగా ఉంటాం...

...తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా రుణం తీర్చుకుందాం
...రైతు రాజ్యమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ... డాక్టర్ చందా సంతోష్ కుమార్



**కరకగూడెం, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, రేగుళ్ళ గ్రామంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గ కన్వీనర్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారెంటీ, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలన చూశారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.రైతులకు గాని పేద ప్రజలకు గాని న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్లు,నియోజకవర్గ స్థాయి నాయకులు, ఆయా మండలాల అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల వారు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా గణనాథుని శోభయాత్ర

**రికార్డు ధర 25,516 పలికిన లడ్డు పాట**



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని మార్కోడు రామాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం శుక్రవారం నవరాత్రుల పురస్కరించుకొని ఉకే కిషోర్ బాబు- మంజు భార్గవి దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి తో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు కలశం పాట నిర్వహించారు, ఈ లడ్డు పాటలో కోనేటి వీరభద్రం-రజిత దంపతులు 25,516 రూపాయలకు దక్కించుకోగా, కలశం పాట కొలగని నరసింహారావు-రమాదేవి దంపతులు 12,216 దక్కించుకున్నారు. అనంతరం అంగరంగ వైభవంగా గణనాధునీ శోభయాత్రను ఉత్సవ కమిటీ సభ్యులు వీధి వీధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవి, మల్లికార్జున్, శేఖర్, సాగర్, అన్వేష్, వేణు, సతీష్, యాకన్న, భార్గవ్, సాయి, సాయి, శ్రీకాంత్, వినయ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం బ్యూరో) :** బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి కేటీఆర్, మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం నగరంలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన కార్యక్రమం, అనంతరం భద్రాచలం, సత్తుపల్లిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేటీఆర్తో కలసి ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయం తెలిపింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని , కార్యక్రమాలను. విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## నిత్య వ్యాయాయం..చక్కని జీవన శైలితో గుండె జబ్బుల నివారణ

**ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు పేర్ల హర్ష తేజ**



**ఖమ్మం, సెప్టెంబర్ 29(మనం న్యూస్) :** నిత్య వ్యాయావం, చక్కని జీవన శైలితో గుండె జబ్బులను నివారించవచ్చని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు పేర్ల హర్ష తేజ పేర్కొన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్ష తేజ మాట్లాడుతూ గుండెపది కాలాలపాటు పదిలంగా ఉండాలంటే నిత్య వ్యాయామం. చక్కని జీవన శైలి,,అలవర్చు కోవడం ద్వారా మానసిక ఒత్తిడి, అలసట, వ్యాకులత తగ్గించు కోవచ్చని అన్నారు. అలాగే గుండె సంబంచిన లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుని సంప్రదిస్తే పెద్ద ముప్పును తప్పించవచ్చని సూచించారు. చక్కని సూచనలు సలహాలతో అవగాహన కలిగించి ,వాకర్స్ సభ్యుల సందేహలనివృత్తి గావించారు .అనంతరం డాక్టర్ హర్ష తేజను కమిటీ సభ్యులు సన్మానించి మైదానంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్, కొండమీది వెంకట్ ,రాకం శ్యామ్ బాబు, డాక్టర్ ఆదిశంకర రావు, డాక్టర్ శోభాదేవి, దామోదర్ రెడ్డి, అంబాల వెంకటేశ్వర్లు, గణేష్, సత్యం, వెంకట్ బాబు, మంగ, రజనీ,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## పలు కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో పలు కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి పరామర్శించారు మాటేడు గ్రామానికి చెందిన కొండ సారయ్య ఇటీవల మరణించిన వారి కుటుంబాన్ని మరియు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో స్వల్ప గాయాల పాలయ్యాడు వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు అదే గ్రామంలో ఇటీవల మరణించగా మంగమ్మ వారి కుటుంబాన్ని మరియు తొర్రూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ప్రెసిడెంట్ సుంచు సంతోష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరుటౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, కాందాటి అచ్చిరెడ్డి, కాందాటి అశోక్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,బీసీ సెల్ నాయకుడు డీకొండ మధు.మండల నాయకుడు మితింటి హరీష్.మాటేడు గ్రామ పార్టీ అధ్యక్షులు నల మాస మహేష్,కానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మై పాషా.యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా సాధు లింగారెడ్డి ఎన్నిక

### –కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకోస్తాం



**దంతాలపల్లి, సెప్టెంబర్29(మనం న్యూస్):** దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జెడ్పిటీసీ కాంటెస్ట్ చేసిన వ్యక్తి రెపోని గ్రామానికి చెందిన సాధు లింగారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గా ఎన్నిక చేశారు ఈ సందర్భంగా జిల్లా డి సి సి జిల్లా అధ్యక్షుడు భారత్ చంద్రారెడ్డి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు, డోర్నకల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుటకు కృషిచేస్తానని అన్నారు, ఈ సందర్భంగా నా పై నమ్మకం ఉంచి నాఎన్నిక కు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రేసిడెంట్ రేవంత్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షుడు భారత్ చంద్రారెడ్డి,డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రు నాయక్, కాంగ్రెస్ దంతాలపల్లి మండల అధ్యక్షుడు బట్టు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెళ్లి రా గణపయ్య!!

### – ఘనంగా వినాయక నిమజ్జనా ఉత్సవం



**మరిపెడ సెప్టెంబర్ 29(మనం న్యూస్):** నవరాత్రుల పాటు భక్తుల పూజలందుకున్న సిద్ధి వినాయకుడు శుక్రవారం గంగమ్మ చెంతకు చేరాడు. మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణపతి నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు –సునీత సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, కోలాటాలు, నృత్యాలు, పటాకులు కాలుస్తూ, మంగళ వాయిద్యాలు, మహిళా కోలాటాల నడుమ, తరలి వెళ్లాడు, యువతీ, యువకులు, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వెళ్లిరా గణపయ్య అంటూ! గణనాథులను ప్రత్యేక వాహనాల్లో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి మండలంలోని పురుషతమయ్య గూడెం ఆ కేరు వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, డి వెంకన్న, కరుణాకర్ ,వి శ్రీనివాస్ ,సురేష్, యాదగిరి ,పి రాంబాబు, సత్యనారాయణ, రవికుమార్ ,ఎన్ కృష్ణమూర్తి ,నిరంజన్ రెడ్డి, సల్మాన్, యాదయ్య ,భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు చైతన్య వంతులు....

### ఇల్లందు గడ్డపై బిఆర్ఎస్ గెలుపును ఎవ్వరు ఆపలేరు

### ఎంపి వద్దిరాజు రవిచంద్ర





**గార్ల, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ప్రజలు ఎంతో చైతన్య వంతులను నియోజకవర్గంలో ఎవరిని గెలిపించాలో ప్రజలు ముందే నిర్ణయించారని వచ్చే ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవ్వరు అడ్డుకోలేరని ఎంపి వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారంనాడు మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయిసమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యే హరిప్రియలకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు.డి.ఎం.ఎఫ్.టి నిధులు 4 కోట్ల 60 లక్షల రూపాయలతో మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లను ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే హరిప్రియలు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే హరిప్రియ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందని సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంతో హ్యాట్రిక్ కొట్టబోతున్నారని అన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తల జోష్ చూస్తుంటే ఎమ్మెల్యే హరిప్రియ మరోసారి విజయం సాధించడం ఖాయమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి హరిప్రియన గెలిచిన ఈ ఐదేళ్లలోనే చేయడం అభినందనీయమని అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఇల్లెందు నియోజకవర్గానికి రూ.1860 కోట్లు విడుదల చేశారని హరిప్రియ నిబద్ధతతో పనిచేయడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఇప్పటివరకు ఇల్లెందులో గెలిచిన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాలేదని ఈసారి ఎన్నికల్లో హరిప్రియ ఆ చరిత్రను తిరగరాస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా మూలన పడ్డ మహిళా బిల్లు బిఆర్ఎస్ పోరాటం వల్లనే సాధ్యమైందని అన్నారు. సమావేశానంతరం మండల పరిధిలోని పలు గ్రామాల చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఎంపీ రవిచంద్ర పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట కోసం కేసీఆర్ తో కొట్లాడి కోట్లాది రూపాయల నిధుల తీసుకొచ్చి అభివృద్ధి చేశానని చెప్పారు. మీ ఆడ బిడ్డగా మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్, గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ,రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ , ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్ ,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రవీణ్ రావు



**పెద్దవంగర, సెప్టెంబర్ 29, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు ముత్తినేని కమలమ్మ(88) అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుమారులు విష్ణుమూర్తి, వెంకన్న మరియు కుటుంబ సభ్యులను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు పరామర్శించారు, అనంతరం గోగుల వెంకటమల్లు అనారోగ్యం కారణం చేత స్వర్గస్తులైనందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించారు, ఇరువురి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, పల్లె మల్లేష్ ముఖ్య నాయకులు పాక అనిల్ కుమార్,తంగెళ్ళపల్లి కిరణ్ చారి, తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య..



**తొర్రూర్, సెప్టెంబర్ 29( మనం న్యూస్) :** మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు.పట్టణంలోని పెద్ద చెరువులోజిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసిచైర్మన్ చేప విత్తనాలను వదిలారు.చైర్మన్ మాట్లాడుతూ.... మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీని చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ఫలితాలు ప్రతి మత్స్యకార కుటుంబానికి చేరుతుందన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడికి సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా ప్రత్యేక డ్రైవ్లు ఏర్పాటు చేస్తామని సూచించారు. చేపల వంటకాలను ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా కేంద్రాల్లో ఫిష్ ఫుడ్ ఔట్లెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలు వదలడంతో పాటు సబ్సిడీపై వలలు, వాహనాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ.... తొర్రూరు మండలంలోని 16 సొసైటీల పరిధిలోని చెరువుల్లో 17.70 లక్షల చేప పిల్లలను వదిలామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4.24 కోట్ల చేప విత్తనాలను వదులుతున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి .మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్ గుగులోత్ శంకర్. కర్నే నాగరాజు. దొంగరి శంకర్. రవి. జంప. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, డీఎఫ్ సీఎస్ చైర్మన్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, అలువాల సోమయ్య, సొసైటీ అధ్యక్షుడు శంకరబోయిన యాకన్న, ఉపాధ్యక్షుడు గంధం చంద్ర మూర్తి, నాయకులు ఉపేందర్, రవి, మల్లయ్య, గూబ రాము, రెడ్డబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా పురుగు మందుల పిచికారీ



**పెద్దవంగర, సెప్టెంబర్ 29, (మనం న్యూస్):** వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి, పొలం దున్నడం, వరి నాట్లు వేయడం, నూర్పిడి తదితర పనులకు యంత్రాలను ఉపయోగించుకుంటున్నారు, తాజాగా రైతులకు మరింత ప్రయోజనం కలిగించేలా డ్రోన్లు రంగంలోకి దిగాయి, పంటచేలో పురుగు మందులను పిచికారీ చేసేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు,ఈ విధానం విదేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉండగా ఇప్పుడిప్పుడే మన దగ్గర కూడా పురుగు మందుల పిచికారీకి డ్రోన్లను ఉపయోగించడం మొదలైంది, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్, నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ రామంతపూర్ హైదరాబాద్ వారి సహకారంతో పారిశ్రామిక వేత్త భానోతు సురేందర్ నాయక్ , మహబూబాబాద్ జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని రెడ్డికుంట తండ, పోచారం గ్రామాలలో వరి, మిరప, మామిడి పంట చేలకు డ్రోన్ ద్వారా మందులు జల్లే విషయమై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారి చేయడం వల్ల రైతులకు కూలీల ఖర్చు, సమయాన్ని తగ్గించుకోవచ్చు ,తక్కువ సమయంలో పురుగు మందుల పిచికారి చేయవచ్చు ,పంట ఆరోగ్యకరంగా ఉంటుందని,అధిక దిగుబడిని పెంచవచ్చానన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి బాలు నాయక్, ట్రైనింగ్ ఆఫీసర్ రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటాం



**తొర్రూరు, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** మెప్మా ఆర్పీలకు గౌరవ వేతనం పెంచిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని తొర్రూరు ఆర్పీల సంఘం అధ్యక్షురాలు నేలకొండ గిరిజ తెలిపారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో మహిళా సంఘాల ఆర్పీలకు వేతనాలు పెంచడాన్ని హర్షిస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తో కలిసి పట్టణ ఆర్పీలు సీఎం కేసీఆర్,మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు ఆర్పీల అధ్యక్షురాలు గిరిజ మాట్లాడుతూ ఆర్పీల సమస్యలను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వేతనాన్ని రూ. 4 వేల నుంచి రూ.6 వేలకు పెంచడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఎన్నమ్మనేని శ్రీనివాస్ రావు, గుగులోతు శంకర్, నాయకులు కర్నే నాగరాజు, మణిరాజ్,ఆర్పిల కార్యదర్శి ఎడ్ల శ్రావణి,కోశాధికారి బత్తుల అనిత,ఆర్పీలు ఉష,రజిత, అనంతలక్ష్మి, సుజాత, లక్ష్మి, స్రవంతి, రేణుక, ఆర్. స్రవంతి సంధ్య, కవిత, రజిత, దేవేంద్ర, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ లో పడి వ్యక్తి మృతి



**దంతాలపల్లి, సెప్టెంబర్29(మనం న్యూస్) :** మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన బొల్లం ఏసు వయసు(38)అనే వ్యక్తి పాలేరు వాగు పై ఉన్న చెక్ డ్యామ్లో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చినట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలియజేసారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రోజుమాదిరిగానే కుమ్మరికుంట్ల గ్రామం నుండి 27 తేదీ రోజున ఉదయం 9 గంటలకు తన వ్యవసాయ బావి వద్దకు వెళుతుండగా దారిలో గల పాలేరు వాగు చెక్ డ్యామ్ దాటే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో పడిన బొల్లం ఏసు అనే వ్యక్తి మృతి చెంది నీటిలో తేలాడు. మృతుని తండ్రి బొల్లం ఇద్దయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ యువజన నాయకుడి జన్మదిన వేడుకలు..



**దంతాలపల్లి, సెప్టెంబర్29 (మనం న్యూస్):** మండల రూరల్ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు దొనకొండ గ్రామానికి చెందిన ఆవుల సురేష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ యువజన విభాగం, మిత్రులు శ్రేయోభిలాషులు, అభిమానులు ఆధ్వర్యంలో గణంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రసన్న కుమార్,శ్రీను,రాజేష్,ప్రవీణ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ తీరును మెరుగు పరచాలి

## జిల్లా కలెక్టర్





**మహబూబాబాద్, సెప్టెంబర్,29(మనం ప్రతినిధి):** ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ తీరును మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి చేపడుతున్న పనులను పరిశీలించారు. 5 రోజులలో పెయింటింగ్ పనులు వేగవంతం పూర్తి చేయాలన్నారు. 24 గంటలు పనులు జరగాలన్నారు.త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను అదనంగా చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదన్నారు.ఆసుపత్రిలో సిబ్బందికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అమలు పరచాలన్నారు.సిసి కెమెరా లను ఏర్పాటు చేయాలన్నారు.హాస్పిటల్ లో ఆక్సిజన్ పైప్ లైన్ కు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.హాస్పిటల్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు.మధ్యలో హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలని, లైట్స్ చుట్టూ ఫౌంటెన్ ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.ఆవరణలో ఉన్న 102, 108 అంబులెన్స్ లను హాస్పిటల్ బయట వెహికల్స్ కు మార్కింగ్ ఇచ్చి నిర్వహణ చేపట్టాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్, టి.ఎస్.ఎం.ఐ.డి.సి. ఈఈ ఉమా మహేష్, డాక్టర్ లు ఆర్థోపెడిక్ వెంకట్, ఆర్.ఎం.ఓ. వైదేహి తదితరులు పాల్గొన్నారు.

**అనుమతులు పొందిన తర్వాతనే నిర్వహణ కొనసాగాలి...**

ప్రయివేటు హాస్పిటల్స్ ,ల్యాబ్ ల నిర్వహణ కు అనుమతులు పొందిన తర్వాతనే నిర్వహణ కొనసాగాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.అండ్ పి.డి.కార్యకలాపాలను జిల్లా ఎస్పీ చంద్రమోహన్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పి అండ్ పిడి యాక్ట్ దేశంలోని 36 స్థానాలలో 29వ స్థానంలో ఉందని, తెలంగాణ రాష్ట్రం లో 18వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 93 ప్రయివేటు హాస్పిటల్స్, 2 డైయాగ్నస్టిక్ ల్యాబ్ లు ఉన్నాయన్నారు.బాలికల జననాలు తగ్గరాదని, అందుకు ఆకస్మిక దాడులు పెంచాలన్నారు. కురవి, డోర్నకల్, మరిపెడ లలో ఎక్కువగా బాలిక జననాలకు అవరోధంగా నిలుస్తున్న పరిస్థితులు పై దృష్టిపెట్టి సామాజిక రుగ్మత ను విడనాడేందుకు చైతన్య వంతులను చేసి అవగాహన పరచాలన్నారు.అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పెంచాలన్నారు. గ్రామాలలో వైద్య సిబ్బందితో నమోదైన ప్రతి గర్భిణీ వివరాలు తీసుకోవాలన్నారు.అలాగే ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా గుర్తించాలన్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ కార్యకలాపాలను విస్తృత పరచాలన్నారు. పనిచేయని హాస్పిటల్ లపై నిఘా పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ చంద్రమోహన్ మాట్లాడుతూ...గర్భిణీమహిళలపై దృష్టి పెడతామని, దాడులు పెంచుతామని, అనుమానాస్పద వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు.బాలికల మరణాలపై విశ్లేషించి మూలలను కనుగొంటామన్నారు. అబార్షన్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి అంబరీష్, ఐ.ఎం.ఏ. అధ్యక్షులు మధుసూదన్, జిల్లా కోర్ట్ పర్యవేక్షకులు అమరేందర్, డి.పి. ఆర్.ఓ. శ్రీనివాస్ రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాలలో వసతులను పర్యవేక్షించాలి: కలెక్టర్ శశాంక**

ఎన్నికలలో ఏర్పాటు చేయనున్న ఓటర్లకు అన్ని పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ. సి.లోని కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనపై తహసీల్దార్ లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిఓ లు, పోలీస్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఉన్న సదుపాయాలను సమీక్షిస్తూ మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు నెంబర్లు కూడా వేయడం జరుగుతున్నదన్నారు. ఇతర పాలకుర్తిలోని తొర్రుర్, పెదవంగర, ములుగు నియోజక వర్గంలోని కొత్త గూడ, గంగారాం, ఇల్లందు నియోజక వర్గంలోని బయ్యారం, గార్ల మండలాల ఏ.ఈ.ఆర్.ఓ.లు సంబంధిత నియోజక వర్గాల ఈ.ఆర్.ఓ. లకు ప్రస్తుత నివేదికలు అందిస్తూ...తదుపరి చర్యలకు అనుమతులు పొందాలన్నారు.ర్యాంప్స్, మరుగుదొడ్లు, విద్యుత్, నీటి సౌకర్యాలు,పై నివేదిక ఇవ్వాలన్నారు. లేని చోట నిర్మాణాలు చేపడతామన్నారు.విద్యుత్ కనెక్షన్ లకు ఎస్.ఈ.నరేష్ కు సూచించామన్నారు.వనరబుల్ మ్యాపింగ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్, ఎస్.హెచ్.ఓ.సెక్టోరల్ అధికారులు గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు.అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు.రూట్ అధికారులతో సమీక్షించి తుది నివేదిక అందించాలని ఏ.డి. ఎస్.ఎల్లార్ కు ఆదేశించారు.సీనియర్ సిటీజన్స్, దివ్యంగుల వివరాలు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అందజేయాలన్నారు.ఈ ఎన్నికల సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రుర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.



**పంట రుణాల లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్**

ప్రభుత్వం నిర్దేశించిన పంట రుణాల లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాలు, ఉపాధిహామీ పథకం నిర్వహణ తీరు, హరిత హారం, పంట రుణాల సాధింపు లక్ష్యాలు, ఎరువుల సరఫరా, స్వచ్ఛత ఈ సేవ ల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...100 శాతం పంట రుణాల లక్ష్యాలను సాధించేందుకు కృషిచేయాలన్నారు. గతంలో కన్నా రుణ ప్రగతి పెరిగినా అనుకున్న లక్ష్యాలను చేరుకోక పోవడం సరికాదన్నారు.రెన్యూవల్స్ త్వరగా చేయాలన్నారు. డిసిసిబి నుండి 5వేల రెన్యూవల్స్ లలో 1800 మందికే రెన్యువల్స్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 30వ తేదీలోగా రుణ లక్ష్యాల ప్రగతి సాధించాలన్నారు. ఆయిల్ ఫామ్ లక్ష్యాలను సాధించక పోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందుకు గల కారణాలపై నివేదిక ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. ఎరువులు సొసైటీ నుండి పొందేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. జల వనరులు పుష్కలంగా ఉన్నందున పంట విస్తరణ పెరుగుతున్న దని, అందుకు అనుగుణంగా ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీ ల వారీగా సమీక్షిస్తూ...వర్షాలని, వ్యవసాయ పనులని పలు కారణాలను చెప్పడం సరికాదని జిల్లా శాతం 90 ఉండగా మహబూబాబాద్, గంగారం వంటి 5 మండలాలు వెనకబడిన కారణంగా అందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించినా నిర్లక్ష్యం తగదన్నారు. 1వ తేదీన శ్రమదానం చేపట్టాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తో విస్తృతంగా చేపట్టాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డి.ఆర్.డి.ఓ .సన్యాసయ్య, వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఉద్యాన అధికారి సూర్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారిని నర్మద వ్యవసాయ, బ్యాంక్ అధికారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.